

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 19 | డిసెంబర్ | 2025 | పేజీలు : 17




రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

38,39 డివిజన్ లలో రూ.2 కోట్ల 68 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



# నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

వరంగల్, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: నియోజక వర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లో గల 38, 39 డివిజన్ లలో రూ.2 కోట్ల 68 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 38వ డివిజన్ లో సిసి రోడ్లు, డ్రైన్లలకు శంకుస్థాపన తో పాటు కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించుకోవడం , నిర్వహించుకోవడం తో పాటు ఖిలా వరంగల్ ఈద్గా కు కోటి రూపాయలు మంజూరు చేసి మరమత్తులు చేపట్టి ఒక ఆకారానికి తీసుకురావడానికి తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కోరడం జరిగిందని ఈ ప్రాంతంలో మిగతా 2లో..

## కేంద్ర గిరిజన శాఖ మంత్రికి మేడారం జాతర ఆహ్వానం



2 లో



## అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

2 లో

## వరంగల్ జిల్లా కోర్టులో బాంబు కలకలం

పోలీసుల తనిఖీ -ఫేక్ సమాచారం గా నిర్ధారణ 2లో..



## బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద ఉద్రిక్తత

కాంగ్రెస్ - బీజేపీ నాయకుల మధ్య తోపులాట

జిల్లా కార్యలయం ముట్టడికి కాంగ్రెస్ నేతల ప్రయత్నం

అడ్డుకున్న పోలీసులు

2 లో

# నియోజక వర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

నీరు శాశ్వతంగా నిలిచి ఉండడం వల్ల మొత్తం ఫ్లోరింగ్ చేపట్టి సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు చేపడతామని తెలిపారు. 37 వ డివిజన్ ఎం ఎం నగర్ లో లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన నేపథ్యం లో నిర్మించుకున్న ఇల్లు ప్రారంభోత్సవానికి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆ ఇంటిని ప్రారంభించడం జరిగిందని, ఇందిరమ్మ ఇల్లు సాధారణ గృహాల మాదిరిగా చాలా చక్కగా నిర్మించారని ఇల్లు కాస్త విశాలం గా ఉండాలని భావించి ఇంటి యజమానులు కొన్ని డబ్బులు వెచ్చించి నిర్మించుకున్నారని పేర్కొన్నారు. ఇళ్లు చక్కగా నిర్మించారని, నిర్మాణం కొనసాగుతున్న ఇళ్లను కూడా సందర్శించడం జరిగిందని అన్నారు. ఇళ్లు నిర్మాణం చేసేది ఒక్కసారే నని అట్టి ఇల్లు సౌకర్యవంతం గా ఉండేలా కట్టుకోవడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరిట దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేస్తామని తెలియజేయడం జరిగిందని అదే క్రమంలో వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇళ్ళ లో అర్హులైన చాలామంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలా దరఖాస్తులు వస్తున్నాయని ఎల్ 1 లో ఉన్న వారికి మంజూరు ఇస్తామని, ఎల్ 2 లో ఉన్నవాళ్ళు స్థలం లేని వాళ్ళు నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పటికే నిర్మించబడి ఉన్నాయని ఇళ్లను కేటాయించిన తర్వాత వాటికి మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమకు అందజేసే ప్రతి ఫిర్యాదును మేయర్, కలెక్టర్ ,కమిషనర్ లతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలు





కార్పొరేటర్ లతో చర్చించి వారి అవసరాలను గుర్తించి ప్రస్తుతం కోట్లాది రూపాయల నిధులను వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని త్వరలో మరిన్ని శంకుస్థాపనలు చేయడానికి వస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో కొత్త సమస్యలను కూడా స్థానికులు తమ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని ఎయిర్ పోర్టు సమస్య దాదాపు పరిష్కారమైందని జనవరి మొదటి, రెండో వారంలో ముఖ్యమంత్రి నగరానికి వివిధ ప్రారంభోత్సవాలకు వస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ సమీకృత కలెక్టర్ కార్యాలయం నిర్మాణం పూర్తయిందని వీటితో పాటు నగరంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రిని ఆహ్వానించి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వారిచే అట్టి కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు. అంతకు ముందు మధ్య కోట యాదవ వాడ ప్రాంతం లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి నిర్మాణం కొనసాగుతున్న వాసరం హరిత ఆహ్వానం మేరకు ఆ ఇంటిని మంత్రి పరిశీలించి నిర్మాణ తీరును పరిశీలించి లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డి ఆర్ ఓ విజయ లక్ష్మి, కార్పొరేటర్ లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, బస్వరాజు కుమార స్వామి, కావేటి కవిత, ఎస్ ఈ సత్యనారాయణ, ఏ సి పి శుభమ్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద ఉద్రిక్తత

గీసుగొండ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): నేషనల్ హెరాల్ పెట్టుబడుల కేసు నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీల పేర్లను కుట్రపూరితంగా చేర్చారని కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద నిరసనకు ప్రయత్నించారు.పరకాల,వర్ధన్నపేట ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి,నాగరాజు,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ కార్యకర్తలతో కలసి బీజేపీ జిల్లా కార్యాలయం ముట్టడికి ప్రయత్నిస్తున్న క్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి జిల్లా కార్యాలయానికి వస్తున్న సందర్భంలో కాంగ్రెస్ నాయకులు అతని కారును అడ్డగించగా అక్కడ కొద్దిసేపు కాంగ్రెస్,బీజేపీ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ఇరు వర్గాల కార్యకర్తలు జెండా కర్రలతో పరస్పరం దాడికి దిగగా మామునూరు ఏసిపి వెంకటేష్,గీసుగొండ సీఐ విశ్వేశ్వర్,ఎస్ఐ కుమార్ ప్రత్యేక పోలీసు బలగాలతో ఇరు వర్గాలను చెదరగొట్టారు.అనంతరం కాంగ్రెస్ నాయకులను పోలీస్



స్టేషన్ కు తరలించారు.

## కేంద్ర గిరిజన శాఖ మంత్రికి మేడారం జాతర ఆహ్వానం

తాడ్వాయి డిసెంబర్ 18మేజర్ న్యూస్ సూర్య : వచ్చే నెలలో జరుగు ఆదివాసీల ఆరాధ్య దైవాలుగా వెలసిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రావాలని మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ గురువారం న్యూఢిల్లీలో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడేం నాగేష్ ఆధ్వర్యంలో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జుయల్ ఓరం ను మర్యాదపూర్వకంగా కలిశారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రావాలని కోరారు.ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల ప్రకారం ఆయన ను శాలువాతో సన్మానించి ఆహ్వానించారు.మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు.మేడారం జాతరకు వస్తామని కేంద్ర నిధులు కేటాయిస్తామని సానుకూలంగా స్పందించారు.ఈకార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం,జిల్లా ఉపాధ్యక్షుడు భరతపురం నరేష్, నాయకులు మందాల లవన్ కుమార్,జిల్లా కార్యదర్శి ఆదివాసి రాష్ట్ర నాయకులు పోదెం రవీందర్,వనవాసి కళ్యాణ్ పరిషత్ జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కోర్టులో బాంబు కలకలం

### పోలీసుల తనిఖీ -ఫేక్ సమాచారం గా నిర్ధారణ

వరంగల్ లీగల్:18 డిసెంబర్: మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టారంటూ వరంగల్ కోర్టుకు గురువారం ఈమెయిల్ రావడంతో కోర్టు యంత్రాంగం అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో బాంబు స్క్వాడ్. జాగిలాలతో వరంగల్ జిల్లా కోర్టులో తనిఖీలు నిర్వహించి. ఏమీ లేదని తేల్చారు. ఈ క్రమంలో గురువారం ఉదయం వరంగల్ ,హనుమకొండ కోర్టు విధులకు అంతరాయం ఏర్పడింది. అగంతకుని ఈమెయిల్ ఆధారంగా అతని ఆచూకీ కనుక్కోవడంలో పోలీసులు నిమగ్నమయ్యారు.

ఇలాగే గతంలో రెండు సార్లు వరంగల్ జిల్లా కోర్టులో బాంబు ఉందంటూ అగంతకుల ఫేక్ కాల్, సమాచారం రావడం విధితమే.

## అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీపీ సన్ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డీసీపీ నుంచి మొదలుకొని హోంగార్డ్ స్థాయి వరకు అందరూ ఎన్నికలు ప్రకటన తేది నాటి నుండి ప్రణాళిక ప్రకారం పనిచేయడంతో పాటు పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బందోబస్త్ నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకంగా నిలిచిన పోలీస్ కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బంది కి అభినందనలు తెలిపారు.

# కుష్టు వ్యాధిని తొలిదశలోనే గుర్తించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మధుసూధన్**

**కోటంచ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో ఎల్సిడీసీ సర్వే ప్రారంభం**

రేగొండ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): కుష్టు వ్యాధిని తొలిదశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డా. మధుసూధన్ తెలిపారు. రేగొండ మండలం పిహెచ్సీ పరిధిలోని కోటంచ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ను గురువారం ఆయన సందర్శించి, కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే (ఎల్సిడీసీ) కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. మధుసూధన్ మాట్లాడుతూ చర్మంపై రాగి వర్ణంలో కనిపిస్తూ స్పర్శకు స్పందన లేని మచ్చలు ఉన్నవారు వెంటనే ఆశ ఆరోగ్య కార్యకర్తలకు సమాచారం అందించాలని





సూచించారు. అటువంటి వ్యక్తులకు ఆరోగ్య సిబ్బంది ద్వారా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పూర్తిగా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఐదు వరకు స్పర్శ లేని మచ్చలు ఉన్నవారికి ఆరు నెలల పాటు చికిత్స అందిస్తామని, ఐదుకు మించిన స్పర్శ లేని మచ్చలు లేదా మొద్దు బారిన లక్షణాలు ఉన్నవారికి పన్నెండు నెలల పాటు ఉచితంగా మందులు సరఫరా చేస్తామని వివరించారు. కుష్టు వ్యాధిపై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఉమాదేవి, పిహెచ్సీ వైద్యాధికారి డా. హిమబిందు, పీఎంఓ మల్లయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ అలీమ్, ఎంఎల్హెచ్పీ డా. రూపేష్, డీపీఎంఓ ఈర్య నాయక్, వైద్య సిబ్బంది వసంత్, రామారావు, రమాదేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి**

**యాప్ పై డీలర్లకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు**

**20వ తేదీ నుంచి యూరియా ఆన్లైన్ బుకింగ్ ప్రారంభం**

రేగొండ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు యూరియా ఎరువుల పంపిణీని పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి సూచించారు. గురువారం రేగొండ రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి. గోపి దృశ్య-శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా హాజరై, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం ఎరువుల డీలర్లకు కూడా యాప్పై సమగ్ర అవగాహన కల్పించారు. ఈనెల 20వ తేదీ నుంచి రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్లో లాగిన్ అయి, తాము వేసిన పంట ఆధారంగా యూరియాను బుక్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యే ఈ యాప్లో జిల్లాలోని యూరియా నిల్వలు ఉన్న డీలర్ల వివరాలు స్పష్టంగా కనిపిస్తాయని, రైతులు తమకు సమీపంలోని డీలర్ను ఎంపిక చేసుకొని యూరియా పొందవచ్చని వివరించారు. ఎరువుల పంపిణీ విధానంపై స్పష్టత ఇస్తూ ఒక ఎకరం వరకు ఉన్న రైతులకు ఒకే విడతలో, ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు రెండు విడతల్లో, ఐదు నుంచి పది ఎకరాల వరకు ఉన్న రైతులకు మూడు విడతల్లో యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు. రైతు యాప్లో నమోదు చేసుకున్న వెంటనే ఒక ప్రత్యేక ఐడీ సృష్టించబడుతుందని, దానికి



సంబంధించిన సమాచారం రైతు మొబైల్కు సంక్షిప్త సందేశంగా వస్తుందని చెప్పారు. అనంతరం రైతు ఆధార్ జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం కాపీతో సంబంధిత డీలర్ను సంప్రదిస్తే, డీలర్ లాగిన్ ద్వారా వివరాలు ధృవీకరించి రైతు కోరుకున్న యూరియా బస్తాలను పంపిణీ చేస్తారని వెల్లడించారు. ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులతో పాటు కౌలు రైతులు కూడా నమోదు చేసుకొని యూరియా పొందవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. రమేష్, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. నాగరాజు, బి. గోవర్ధన్, ఎం. ప్రవళికతో పాటు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులను సన్మానించిన మున్నూరు కాపు సంఘం



గణపురంరూరల్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని బుద్ధారం గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన మున్నూరు విడిదినేని శ్రీలత అశోక్ దంపతులను గురువారం గణపురం మున్నూరు కాపు పరపతి సంఘం ఆధ్వర్యంలో బొట్ల శ్రీనివాస్₹ అధ్యక్షతన పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్ సంఘం సభ్యులు₹ ఆవుల రవి కిరణ్ పటేల్, డాక్టర్ చెల్లుమల్ల సంపత్ పటేల్, తోట రవి పటేల్, బొట్ల రాజు పటేల్, కొవ్వూరి మహేందర్ పటేల్, తోట నవీన్ కుమార్ పటేల్ , పత్తెం రాజు పటేల్, చింతనిప్పుల సంపత్ పటేల్, సుంకరి రమేష్ పటేల్, వెలిశాల శశిధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణాపూర్ (టి ) గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

**రామకృష్ణాపూర్( టి )గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా**

**నూతన సర్పంచ్ గునిగంటి రజిని మహేందర్ గౌడ్**

టేకుమట్ల డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: రామకృష్ణాపూర్ (టి ) గ్రామంలోని మౌలిక వసతులు పూర్తి చేస్తానని, గ్రామ అభివృద్ధే నా ధ్యేయం గా పనిచేస్తానని, అన్ని హంగులతో అభివృద్ధి చేసి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే రామకృష్ణాపూర్ ( టి ) గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే కోసం కృషి చేస్తానని నూతన సర్పంచ్ గునిగంటి రజిని మహేందర్ గౌడ్ అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇచ్చి నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, గ్రామ నూతన సర్పంచ్ గునిగంటి రజిని మహేందర్ గౌడ్ అన్నారు. గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఆదరించి, ఆశీర్వదించి గెలిపించిన ఓటర్ మహాశయులందరికీ, గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలని, నా గెలుపుకు సహకరించిన గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు, యువకులకు, నా గెలుపుకు సలహాలు సూచనలు చేసిన మేధావులకు,కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని, ఈ నా గెలుపు గ్రామ ప్రజలకు అంకితం చేస్తున్నానని నూతన సర్పంచ్ గునిగంటి రజిని మహేందర్ గౌడ్ అన్నారు. గ్రామంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులకు, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి , గ్రామ పుర ప్రముఖులు, మేధావులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు గ్రామంలోని అభివృద్ధి పనులకు తమ సూచనలు సలహాలు చేస్తూ సహాయ సహకారాలు అందించాలని నూతన సర్పంచ్ గునిగంటి రజిని మహేందర్ గౌడ్ ఈ సందర్భంగా కోరారు.

## ఎంజెపి బాలుర గురుకులంలో గణిత ఒలంపియాడ్ పరీక్ష



రేగొండ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ గణిత దినోత్సవం డిసెంబర్ 22ను పురస్కరించుకొని రేగొండ మండల కేంద్రంలోని ఎం.జె.పి బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో గణిత ఒలంపియాడ్ పరీక్షను నిర్వహించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఈ పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 78 మంది విద్యార్థులు ఈ గణిత ఒలంపియాడ్ పరీక్షకు హాజరు కాగా, పరీక్షలో ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ యస్. అపర్ణ, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యస్. అపర్ణ మాట్లాడుతూ.. గణిత ఒలంపియాడ్ పరీక్షలు విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఇలాంటి పరీక్షల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న గణిత ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించి, ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందిస్తున్న మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ.. 2011 సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడంతో పాటు గణిత ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించి ప్రతిభావంతులకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వి. శ్రీనివాస్, సిహెచ్. అశోక్, మానసతో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు ఎరువులు

## ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 18 (మేజర్ న్యూస్): రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులు ఆర్డర్ కన్ఫర్మేషన్ అవ్వగానే సమీప ఫెర్టిలైజర్ దుకాణం అలోకేషన్ అవుతుందని రైతులు వెంటనే మరుసటి రోజు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. సాగు చేసే ఎకరాల ఆధారంగా పలు విడుదలలో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని, ఎకరం విస్తీర్ణం సాగు చేసే రైతు ఒకే వాయిదాలో, ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు రెండు వాయిదాలలో, ఐదు నుంచి 20 ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు నాలుగు వాయిదాలలో ఎరువు బస్తాలను తీసుకోవచ్చని, ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలన్నారు. ఈ మొబైల్ అప్లికేషన్ పై స్థానికంగా ఉండే మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏఈఓలకు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని సహకార సంఘాలకు, డీఎస్డిఎస్ సభ్యులు అండ్ ఆల్ ఫెర్టిలైజర్ షాప్ కీపర్స్ కి కూడా అవగాహన కల్పించడం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం రైతులు సమీప మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

# రసాయన రహిత వ్యవసాయ సాగు పైన అవగాహన కల్పించాలి




## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ పొందిన కృషి సఖీలకు సర్టిఫికెట్ల ప్రదానం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ : రసాయన రహిత వ్యవసాయ సాగు పైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ అభ్యసించిన కృషి సఖీలకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం కలెక్టరెట్ లోని వీసీ హల్ లో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై కృషి సఖీలను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి రైతుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు. మండల సమాఖ్య సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రధాన అజెండాగా తీసుకొని, అంగన్వాడీ కేంద్రాలు పాఠశాల స్థాయిలో కూడా ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన కృషి సఖీలకు సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల నుంచి 30 మంది ప్రసిద్ధి గ్రూపు సభ్యులను ఎంపిక చేసి, మారీ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఐదు రోజులపాటు శిక్షణ అందించినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం అనేది రసాయన రహిత వ్యవసాయ విధానం. ఇందులో స్థానిక ఆవు జాతులను సమగ్రంగా వినియోగించడం, రైతు పొలంలోనే తయారు చేసే జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, దశపర్ణి వంటి జీవ పదార్థాల వినియోగం ప్రధాన అంశాలు. ఈ విధానం ద్వారా మట్టి ఆరోగ్యం మెరుగుపడటం, నీటి నిల్వ సామర్థ్యం పెరగటం, పంటల వైవిధ్యం ప్రోత్సహించబడటం, జీవ వైవిధ్యం సంరక్షించబడటం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. జిల్లాలో మొదటి విడతగా 1875 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించగా, భవిష్యత్తులో మరింత విస్తృతంగా ఈ విధానాన్ని అమలు చేసేందుకు జిల్లా వ్యవసాయ శాఖ ముందుకు వస్తుందని తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న కృషి సఖీలు, శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను రైతులకు ఎలా చేరవేయాలి, అలాగే భవిష్యత్తులో కృషి సర్కిల్ ద్వారా చేపట్టాల్సిన ప్రణాళికలపై వారికి స్పష్టమైన మార్గనిర్దేశం చేసి ప్రోత్సహించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవి, వ్యవసాయ అధికారి శరత్ చంద్ర , డీఆర్డీఏ జిల్లా అధికారి వసంత , అసిస్టెంట్ డీఆర్డీఏ అధికారి నిరుద్దీన్ , డీపీఎం నలిని , మారి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కార్యకర్తలు మారపాక వెంకటస్వామి, మల్కాపురం ప్రమోద్, రావుల రాజేందర్ గౌడ్, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ చెవ్వ కరుణాకర్ పాల్గొన్నారు



# సమన్వయంతో పని చేయడం వల్లే ఎన్నికల నిర్వహణ విజయవంతం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## కలెక్టర్ ను సన్మానించిన అధికారులు



భూపాలపల్లి,సూర్య ప్రతినిధి డిసెంబర్ 18 మేజర్ న్యూస్:సమన్వయంతో పని చేయడం వల్లే ఎన్నికల నిర్వహణ విజయవంతమయిందని అన్ని శాఖల అధికారుల సమన్వయమే సక్సెస్ కి కారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు . మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపీడీఓలు, డీపీఓతో పాటు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని అభినందించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు.పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయవంతానికి దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన సందర్భంగా డీపీఓ, ఎంపీడీఓలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను శాలువతో సన్మానించి, విజయవంతమైన ఎన్నికల నిర్వహణకు అందించిన మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రజలు చూపిన సహకారం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓ శ్రీలత, అన్ని మండలాల ఎంపిడిఓలు ఎల్ భాస్కర్, వెంకటేశ్వర్లు, అనిత, జయశ్రీ, రాం ప్రసాద్, తరుణి ప్రసాద్, వెంకటేశ్వర్లు, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ధ్యాన మహోత్సవంలో అందరు పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచానికి మార్గదర్శకత్వం వహిస్తున్న యోగ, మెడిటేషన్ లాంటి సనాతన ధర్మాలను ముందు తరాలకు అందించేందుకు నిర్వహిస్తున్న ప్రపంచ ధ్యాన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం హార్ట్ ఫుల్ నెస్ యోగ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రపంచ మెడిటేషన్ డే గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేదీన సాయంత్రం 8 గంటలకు ప్రపంచ శాంతి కోరుతూ ధ్యానంలో కూర్చోవడం శుభ పరిణామం అని అన్నారు. ఒకే రోజు ఒకే సమయంలో లక్షలాదిమంది ఒకే ఆలోచనతో ధ్యానించడం మూలంగా ప్రపంచశాంతి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ యోగా సంస్థ జిల్లా నోడల్ కో ఆర్డినేటర్ బొంగాని లక్ష్మణ్,, ఎస్ ఎన్ పీ మంతెన సమ్మయ్య, యోగా ట్రైనర్ విష్ణు, అభ్యాసులు మాధవరెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెంపు

## విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 18 ,మేజర్ న్యూస్: విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 11వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం టార్చ్ రిలేను వెలిగించి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నుండి కలెక్టర్ మార్చ్పాస్ట్ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మీట్కు వచ్చిన విద్యార్థులను అభినందించారు. జనగామ జిల్లాలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకోవడం



ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిం చడమే కాకుండా నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, అందరూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబర్చాలని సూచించారు. ప్రిన్సి పాళ్లు, సిబ్బంది విద్యార్థులను సమర్థంగా చూసుకోవాలని, పీడి లు నిష్పక్షపాతంగా పోటీలను



నిర్వహించాలని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. గురుకులాల నుండి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పూర్ణ ఆనంద్ వంటి ఆదర్శ వ్యక్తులను మార్గదర్శకులుగా తీసుకొని క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ బి. సక్రు నాయక్,డాక్టర్ బి. విక్రమ్, కె. జితేందర్ రెడ్డి, జి. శంకర్ రెడ్డి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. (మల్టీజోన్-1 ఆఫీసర్, ఖీఎఖిగిఖఊఐఖి), ఎస్. విద్యారాణి (జోనల్ ఆఫీసర్-5), పి. శ్రీనివాసరావు (ప్రిన్సిపల్), అలగోని నరసింహులు గౌడ్ (వైస్ ప్రిన్సిపల్), వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, స్పోర్టట్స్ కోఆర్డినేటర్ జి. శ్రీనివాస్ (౧౨), డి. కిషన్ (౧౨), అలాగే వివిధ కళాశాలల నుండి వచ్చిన పీడీలు, పీఈటిలు పాల్గొన్నారు.


# కూలిన చెక్ డ్యామ్ నాణ్యత లోపమే కారణం

### ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్

మల్హర్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : అధికారుల పర్యవేక్షణ లోపానికి తోడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో చెక్ డ్యాముల్లు తరచు వరదల్లో కొట్టుకపోవడం పరిపాటిగా మారిందని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ సభ్యులు దండు రమేష్ ఆరోపించారు. గత ప్రభుత్వం హయం లో 38కోట్ల 82లక్షలు తో ఆడవి సోమన్ పల్లి దగ్గర మానేరు వాగు పై చెక్ డ్యాం నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ నిర్మాణ పనులపై సంబంధించిన ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారులు పనుల్లో క్వాలిటీ లేకనే తరచూ వరదల్లో కొట్టు కుపోతున్నాయని వారన్నారు. మానేరు పై 500 మీటర్ల పొడవుతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యామ్ ల పనుల్లో సైడ్ వాల్స్ అడుగు భాగంలో గుత్తేదార్లు బైండింగ్ మట్టి పోయకపోవడంతో, చెక్ డ్యాముకు ఇరువైపులా కరకట్టలు కట్టకపోవడంతోనే చెక్ డ్యాములు కూలిపోతున్నాయి అని అన్నారు. దీనిపై సంబందించిన డిఈ ని అడిగితే ఎవరో బాంబులు పెట్టి పేల్చి



ఉంటారని అనుమానం వ్యక్తం చేయడం కోసమేరుపని దండు రమేష్ అన్నారు. డ్యామ్ ను పరిశీలించిన వారిలో నూతన సర్పంచులు చిన్నతూండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

ములుగు, డిసెంబర్18, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలోనిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఈడీ కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నదని ఆరోపిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై ఎంతమంది తప్పుడు కేసులు పెట్టినా పార్టీ భయపడదని స్పష్టం చేశారు. పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు కొమ్ముకాస్తూ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ మరియు మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ నిర్వాహకుని పై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

మహాదేవపూర్, డిసెంబర్ 18.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ నిర్వాహకుడు రోగుల పట్ల అనుచిత వాక్యాలు చేస్తూ రోగులను ఇబ్బంది పెడుతున్న సురేష్ ను వెంటనే చర్యలు తీసుకోని విధులనుండి తొలగించి వేరే వ్యక్తిని నియమించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు. రోగుల పట్ల ప్రేమ మర్యాద ప్రవర్తనతో వ్యవహరించాల్సిన వ్యక్తులు అమర్యాదగా వ్యవహరిస్తూ రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం సరికాదని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి డయాలసిస్ నిర్వహిస్తున్న సురేష్ ను విధుల నుండి తొలగించాలని ఆయన కోరారు.



# అందరి సహకారంతోనే ఎన్నికల నిర్వహణ విజయవంతం

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 18 మేజర్ న్యూస్: అందరి సహకారంతోనే పంచాయతీ ఎన్నికలు విజయవంతమయ్యాయని జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు . గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు.ఎన్నికల భద్రత కోసం అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, భూపాలపల్లి జిల్లా సిబ్బందితో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బందితో సహా 950 మందికి పైగా పోలీసు సిబ్బంది విడత వారీగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుండి జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 4 చెక్పోస్టుల్లో వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో రహదారులపై బాంబ్ స్కార్డ్ టీములతో విస్తృతంగా నిఘా కొనసాగించామని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.8,400 నగదు, రూ.14 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు, వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి 107 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదనంగా, గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 139 కేసుల్లో 377 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో చలి, పగలు, రాత్రి అన్న తేడా



లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం అందరూ సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఫర్టిలైజర్ మొబైల్ యాప్ పై వీడియో కాన్ఫరెన్స్



మహాదేవపూర్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: ఫర్టిలైజర్ మొబైల్ యాప్ పై ఫర్టిలైజర్ డీలర్లకు వ్యవసాయ అధికారులకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. గురువారం నాడు మహాదేవ మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ నిరహించారు.

అనంతరం మహాదేవపూర్ ఏ డి ఏ శ్రీపాల్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో యూరియా సంచులు ఎన్ని అందుబాటులో ఉన్నాయో ఈ యాప్ లో చూసుకోవచ్చని అవసరమైన పరిమాణాన్ని ముందుగానే బుక్ చేసి అనుకూలమైన డీలర్ ను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఐడి బుకింగ్ ఆధారంగా కొనుగోలులు బుకింగ్ పూర్తయిన తర్వాత బుకింగ్ లభిస్తుందని ఆ ఐడి చూపించిన ద్వారా యూరియా పొందవచ్చని వివరించారు. పంట సాగు విస్తీర్ణ ఆధారిత కేటాయింపు పంట రకం సాగుచేసిన విస్తీర్ణం ఆధారంగా యూరియా పరిమాణం లెక్కించబడుతుందని కౌలుదారు రైతులకు సౌకర్యం ఆధార్ ధ్రువీకరణతో పాటు భూమి యజమాని వివరాలు నమోదు చేసి కౌలుదారు రైతులు కూడా యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఏ ఈ ఓ ల సహాయం హెల్ప్ లైన్ సందేహాల కోసం వ్యవసాయ విస్తరణ అధికారులు సహాయం అందిస్తారని వివరించారు. ఈ ఫర్టిలైజర్ యాప్ పై వ్యవసాయ అధికారులు కు మరియు ఫర్టిలైజర్ డీలర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి, పలిమెల మండల వ్యవసాయ అధికారి సంపత్ మహాదేవపుర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఫర్టిలైజర్ డీలర్ల అధ్యక్షుడు శంకర్ తోపాటు డీలర్లు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి



ములుగు, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య : ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్పీఏ) 5వ రాష్ట్ర మహాసభలను ఈ నెల 20న కొత్తగూడెంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ములుగు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాలచారి పిలుపునిచ్చారు. జిల్లా కోర్టు ఆవరణలో గోడపత్రికలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం లేకపోవడం వల్ల దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎల్పీఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఐఎల్పీఏ నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు, వివిధ వర్గాల హక్కులు, న్యాయవాదుల రక్షణ చట్టం వంటి అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలిపారు. మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొననున్న ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి న్యాయవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## సింగరేణి ఎస్టేట్ అధికారి రాజును కలిసిన భూనిర్వాసితులు



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి సింగరేణి ఏరియాకు మణుగూరు నుండి బదిలి పై వచ్చిన ఎస్టేట్ ఆఫీసర్ జి. రాజు ను గురువారం ఓసి టు భూనిర్వాసితులు రైతులు మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు బుర్ర రమేష్ గౌడ్ , బుర్ర మనోజ్, బుర్ర సాయి, సెగ్గం శంకర్ ,ఇస్లావత్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ గుండెపోటుతో మృతి



వెంకటాపురం .నూగూరు డిసెంబర్ 18 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా విధులు నిర్వహిస్తున్న గొట్టం రాజేంద్రప్ర సాద్ బుధవారం సాయంత్రం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండె పోటుకు రావడంతో. వెంటనే ఆయ నను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజేంద్రప్రసాద్ గత రెండేళ్లుగా వెంకటాపురం ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తూ సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందడం జరిగింది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది , జిల్లా అధికారుల ప్రశంసలు కూడా అందుకున్నారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, నూతనంగా గెలుపొందిన పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. మృతదేహాన్ని హనుమకొండలోని ఆయన స్వగృహానికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు ఎంపీడీఓ రవీంద్రనాథ్



మహాదేవపూర్, డిసెంబర్ 18,మేజర్ న్యూస్ సూర్య: మూడో విడత పంచాయతీ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిసాయని మండల అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ తెలిపారు. మండలంలో పంచాయతీ ఎన్నికలు 18 గ్రామపంచాయతీలకు జరిగాయని ఈ ఎన్నికలల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా ఎన్నికల నిర్వహణకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు సిబ్బందికి ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. మండలంలో కొన్ని సమస్యాత్మక గ్రామాలు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ శాఖ పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేందుకు భద్రతా చర్యలు తీసుకున్నారని ఎన్నికల సంఘం నియమావలి ప్రకారం మండలం లో 162 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయాని ఎన్నికలను అధికారులు పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా ముగించారని మూడో విడత ఎన్నికలను మండలంలో ప్రశాంతంగా జరిపిన అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.

## భూక్య శోభన్ బాబుకు మండల కాంగ్రెస్ పార్టీ ఘన సన్మానం



ఇనుగుర్తి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల అఖిల భారత ఆదివాసి కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ గా భూక్య శోభన్ బాబు నియమితులైన సందర్భంగా గురువారం ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భూక్య శోభన్ బాబు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ లో తనకు ఇంతటి పెద్ద చోటు దక్కడం చాలా సంతోషంగా ఉందని అయిన పదవులపై ఏలాంటి వ్యామోహం లేదని ప్రజాసేవే తన లక్ష్యమని అన్నారు.మండల అభివృద్ధి కొరకు, ప్రజా సమస్యలను పారదోలడానికి ఎక్కడి వరకైనా వెళ్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మరో తల్లి లాంటిదని తనకు పదవి ఉన్నా లేకపోయినా తల్లి లాంటి పార్టీని మాత్రం మోసం చేయకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఇనుగుర్తి నూతన సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్, మామిడి జనార్ధన్, సూర్య నాయక్, నూతన వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ రోగుల పట్ల నిర్లక్ష్యం





మహాదేవపూర్ డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ లోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ నిర్వహిస్తున్న సురేష్ రోగులపట్ల నిర్లక్ష్యం చేయడం వారిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని అంబటిపల్లి గ్రామానికి చెందిన పత్తి మల్లేష్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ కు ఆసుపత్రి సూపరిండెంట్ ఫిర్యాదు చేశాడు. మల్లేష్ చెప్పిన వివరాల ప్రకారం తన తల్లి పత్తి సారక్క ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో డయాలసిస్ చేసుకుంటుందని తన తల్లిని గురువారం ఆస్పత్రికి డయాలసిస్ తీసుకు రమ్మని డయాలసిస్ నిర్వాహకుడు సురేష్ ఫోన్ చేశాడని కాగా 5 నిమిషాలు లేటుగా వచ్చినందుకు తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేసాడని తన తల్లిని ఆసుపత్రి బైట 4 గంటల పాటు బయటనే వుంచాడని తనతో వాగ్వాదానికి దిగాడని ఆయన ఆరోపించారు. తన తల్లికి మూడు షిఫ్టులు చేయాల్సిన డయాలసిస్ ను శుక్రవారం కాకుండా మరో రోజు చేయాలని కోరినందుకు నీ ఇష్టం అయితే రెండు షిఫ్టులు చేయించుకో లేకపోతే లేదు అంటూ దాబాయించడని తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై ఆరోగ్యమిత్రకు తెలిపిన ఫలితం దక్కలేదని ఈ రోగిని వెంటనే మహాదేవపూర్ డయాలసిస్ కేంద్రం నుంచి తొలగించి సిటీలోని డయాలసిస్ సెంటర్ కు పంపించండి అని ఆరోగ్య మిత్రతో వాదనకు దిగాడని, తనను తన తల్లిని సైతం ఇబ్బందులకు గురి చేశాడని వివరించాడు. దాంతో జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కు ఆసుపత్రి సూపరిండెంట్ కు ఫిర్యాదు చేశానని తెలిపారు. రోగుల పట్ల నిర్లక్ష్యం అనుచిత వాక్యలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అతనిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే విధుల నుండి తొలగించాలని ఆయన ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు.

# ప్రజాభద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్**

**ఎన్నికల బందోబస్త్ లో విధులు నిర్వహించిన పోలీసులకు ప్రశంసా పత్రాలు, సిబ్బందికి రివార్డులు అందజేత**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,18 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాభద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ సూచించారు.జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతంగా పూర్తి అయిన నేపథ్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డా. శబరీష్ అందరూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా జిల్లా పోలీసింగ్ కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. ప్రజా పిటిషన్లు, ఫిర్యాదుల పరిష్కారం, నివారణాత్మక పోలీసింగ్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ అంశాలపై సమీక్షించారు. సైబర్ నేరాలు,పోక్సో కేసులు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.అలాగే సీసీటీవీ సర్వైలెన్స్, సీసీటీన్స్ వంటి ఆధునిక సాంకేతికత వినియోగం, మద్యం మత్తులో వాహనాల నడపడం,



మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ ఉల్లంఘనలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆటో, టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఆస్తి నేరాలు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, జూదం, ఆర్థిక మోసాలు, భూవివాదాలు, చట్టసువ్యవస్థ సమస్యలు, రైతులకు సంబంధించిన యూరియా పంపిణీ వంటి అంశాల్లో ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ప్రవర్తన, క్రమశిక్షణ, బాధ్యతతో పాటు దర్యాప్తు ప్రక్రియలు మరియు కోర్టు మానిటరింగ్ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తిచేసినందుకు గాను జిల్లా ఎస్పీ డా. శబరీష్ పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఎన్నికల విధుల్లో నిబద్ధతతో, సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు, భద్రతా చర్యల్లో విశిష్ట సేవలు అందించిన అన్ని స్థాయిల పోలీస్ సిబ్బందికి రివార్డులను మంజూరు చేశారు. టీమ్ వర్క్ వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# రాజకీయ లబ్దికోసమే ఈడి,సీబీఐ కేసులు

**కుట్ర పూరితంగా సోనియా,రాహుల్ పై నేషనల్ హెరాల్ కేసు**

**ఈడీ ఫిర్యాదును కొట్టేసిన కోర్టు**

**కోర్టు తీర్పుతో నరేంద్ర మోదీ, అమిత్ షాకు ఎదురుదెబ్బ**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**



గీసుగొండ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): నేషనల్ హెరాల్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రధాని మోడీ, అమిత్ షా లకు గట్టి ఎదురు దెబ్బ తగిలిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.ఏఐసిసి ,టీపీసీసీ ఆదేశాల మేరకు నేషనల్ ఎరాల్ పత్రికలో పెట్టుబడుల వ్యవహారం పై సోనియాగాంధీ,రాహుల్ గాంధీ పేర్లు అక్రమంగా చేర్చినందుకు వరంగల్ జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజుతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటినుండి బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం కన్నా ఎక్కువగా ఈడి,సిబిఐ విశ్వసించినదని అన్నారు.నేషనల్ హెరాల్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు నరేంద్ర మోదీ,అమిత్ షా రాజకీయాలకు గట్టి ఎదురుదెబ్బగా మారింది అని,నేషనల్ హెరాల్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసింది,కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు స్పష్టం చేసిందన్నారు.బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఈడి ద్వారా కేసుల్ని పెట్టిస్తుంది అని,కానీ ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయంతో తీర్పు న్యాయానికి అనుకూలంగా వచ్చిందని,సత్యం గెలిచిందన్నారు.మోడీ ప్రభుత్వాన్ని విముక్తి కల్పించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య,నాయకులు నల్లగొండ రమేష్,కొండేటి కొమురా రెడ్డి,దుపాకి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# యాప్ తో యూరియా బుకింగ్



**రైతులకు యూరియా బుకింగ్ సౌలభ్యం కోసం**

**ఒక ప్రత్యేక మొబైల్ యాప్**

**ఇంటి నుంచే యూరియా బుకింగ్**

**యూరియా పంపిణీలో పారదర్శకత**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ : యాప్ ద్వారా యూరియా ని బుక్ చేయడం ద్వారా రైతు లకు యూరియా సాఫీగా సమర్థవంతంగా అందుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు యూరియా బుకింగ్ యాప్ అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ముందుగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా స్లాట్ బుకింగ్ విధానం, రైతుల నమోదు ప్రక్రియ, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా కేటాయింపులు, యూరియా పంపిణీలో పాటించాల్సిన నియమ నిబంధనలపై విస్తృతంగా చర్చించి అన్ని స్టేక్హోల్డర్లకు స్పష్టత కల్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ యూరియా పంపిణీలో పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణ లక్ష్యంగా యూరియా బుకింగ్ యాప్ దోహద పడుతుందన్నారు.డిసెంబర్ 20వ తేదీ నుంచి జిల్లాలో యూరియా అమ్మకాలు పూర్తిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే జరగాలని ఆఫ్లైన్ ద్వారా యూరియా అమ్మకాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. జిల్లాలోని ప్రతి యూరియా విక్రయ కేంద్రంలో రైతు రిజిస్టర్ నిర్వహణ తప్పనిసరి అని, యూరియా పొందే ప్రతి రైతు పేరు, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పంట వివరాలు, యూరియా బుకింగ్ ఐడీని తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.రైతు రిజిస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం జరిగితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.రైతులు యూరియా పొందాలంటే ముందుగా యూరియా బుకింగ్ యాప్లో స్లాట్ బుక్ చేసుకోవాలని,జిల్లా పరిధిలో నమోదైన ఏ డీలర్ వద్దైనా రైతులు యూరియా పొందవచ్చన్నారు.రైతుల పంట అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా పంపిణీ దశలవారీగా జరుగుతుందని,యూరియా బుకింగ్ యాప్ ముఖ్యాంశాలు యూరియా అమ్మకాలు పూర్తిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే నిర్వహిస్తారన్నారు. రైతుల ఆధార్ ఆధారిత నమోదు తప్పనిసరని, భూముల వివరాలు కూడా యాప్లో నమోదు చేయాలని తెలిపారు. రైతు వివరాల ధృవీకరణ అనంతరం ఓటిపి ద్వారా మాత్రమే యూరియా జారీ చేయబడుతుందని,ప్రతి డీలర్ ప్రత్యేక రైతు రిజిస్టర్ నిర్వహించి, రైతు వివరాలు, బుకింగ్ ఐడీ నమోదు చేయాలన్నారు. పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా పరిమితులు నిర్ణయించడం జరుగుతుందని, 0–1 ఎకరం 1 స్లాట్, 1–5 ఎకరాలు 2 స్లాట్లు (15 రోజుల విరామంతో), 5–20 ఎకరాలు 3 స్లాట్లు (ప్రతి స్లాట్కు 15 రోజుల విరామం), 20 ఎకరాల కంటే ఎక్కువ 4 స్లాట్లు పిఏసిఎస్, ఎఫ్ పి ఓ లు, మార్కెఫెడ్, ఇతర సహకార సంస్థల ద్వారా యూరియా పంపిణీ కూడా ఇదే విధానంలో జరుగుతుందన్నారు.యూరియా నిల్వలను జిల్లాలో అవసరాన్ని బట్టి సమతుల్యంగా పంపిణీ చేస్తారని, యూరియా బుకింగ్ చేసిన 48 గంటల లోపు రైతులు యూరియా తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో రైతులకు యూరియా బుకింగ్ యాప్పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు యాప్ను పూర్తిగా అలవాటు చేసుకునే వరకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలన్నారు. యూరియా బుకింగ్ యాప్ అమలుతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరిగి, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని, రైతులకు సమయానికి యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లాలోని డీలర్లు, మండల వ్యవసాయ అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఆఫ్ అగ్రికల్చర్ లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి డిసెంబర్ 18,మేజర్ న్యూస్ (సూర్య): ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.ధాన్యం కొనుగోళ్లు, వసతి గృహాలు నిర్వహణపై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏపీఎంలతో కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేసిన ధాన్యంను వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, రవాణా చేయు సందర్భంలో వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, మారుతున్న వాతావరణ మార్పుల సమాచారం రైతులకు తెలియపర్చలని, సిబ్బంది ప్రతీ ఒక్కరూ ఫీల్ లో ఉండాలని సూచించారు. ప్రస్తుత శీతాకాల నేపథ్యంలో జిల్లాలోనీ అన్ని వసతి గృహాలను ప్రత్యేక అధికారులు, అందరూ హాస్టల్ అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీలు, నిత్యం తనిఖీ చెయ్యాలని, హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్,సానిటేషన్, లపై అవగాహన కల్పించి పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని పిల్లలకు సరిపడ దుప్పట్లు, అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు, పదవ తరగతి పరీక్షలు వస్తున్నదున్న ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, డిజిటల్ తరగతులు నిర్వహించాలని, వసతి గృహాలలో డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన వేడి,వేడి ఆహారాన్ని అందించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.అనిల్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి, డిఏఓ విజయనిర్మల, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, మండల ప్రత్యేక అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండల కేంద్రాల నుండి ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఏపీఎంలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



# రామప్ప ను సందర్శించిన సెంట్రల్ రైల్వే కమీషనర్

వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని గురువారం సెంట్రల్ రైల్వే సీనియర్ కమీషనర్ ఆర్ పి ఏఫ్) సిహెచ్ చిత్రేష్ జోషి సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమా శంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి శేష వస్త్రాలు బహుకరించారు. ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎస్సై చల్ల రాజు, టూరిస్ట్ పోలీసులు, పోలీస్ పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.



# నేషనల్ హెరాల్ కేసు కక్షపూరిత చర్య

**బిజెపి ప్రభుత్వం వేధింపులు మానుకోవాలి**

**ప్రజలు అన్ని గమనిస్తున్నారు**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 18 మేజర్ న్యూస్: నేషనల్ హెరాల్ కేసు కక్షపూరిత చర్య అని బిజెపి ప్రభుత్వం వేధింపులు మానుకోవాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. నేషనల్ హెరాల్ కేసులో గత పదిహేనేళ్లుగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుతో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని స్థానిక బీజేపి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పెట్టిన దొంగ కేసులు చెల్లలేదని ఢిల్లీ హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చిందని కేంద్రం లో వున్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని సూచించారు ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ప్రజల బిజెపి ప్రభుత్వానికి బుద్ది చెప్పుతారని అన్నారుఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవాన్, పీసీసీ సభ్యులు చల్లూరు మధు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భువన సుందర్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, పిప్పాల రాజేందర్, రేపాక రాజేందర్, ఇప్పకాయల నరసయ్య, గూట్ల తిరుపతిరెడ్డి, రామచంద్రయ్య, మాజీ కౌన్సిలర్లు, దాట్ల శీను, చల్ల రేణుక, ముంజల రవీందర్, మహిళ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మాలతి, మహిళా కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్**



మల్హర్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ సర్పంచ్ గా మమ్మల్ని ఆశీర్వదించి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని నూతనంగా ఎన్నికైన మల్హర్ మండలం మల్లారం గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్ అన్నారు. బుధవారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 234 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లారం ప్రజలు తమను ఆదరించి ఆశీర్వదించారని మొదటిసారి సర్పంచ్ గా ఎన్నికైనందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. తమ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు స్నేహితులకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా మేకల రాజయ్య యాదవ్ అన్నారు.

# వెల్లంపల్లిలో షార్ట్ సర్క్యూట్ తో పూరిగుడిసె దగ్ధం



టేకుమట్ల డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో కట్ల రమేష్ కు చెందిన పూరిగుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల వల్లదగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. బాధితుడు కట్ల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అకస్మాత్తుగా మంటలు చెలరేగాయని, మంటల్లో నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, ఇంట్లోని ఫర్నిచర్, 50వేల రూపాయల నగదు దగ్ధమైనట్లు బావితుడు కట్ల రమేష్ బోరు నా విలపిస్తూ తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల సుమారుగా 2 లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపారు. కాగా పూరి గుడిసె దగ్ధమవడంతో బాధిత కుటుంబం నిరాశ్రయులు అయ్యారని,తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.





## మృతురాలి కుటుంబానికి పరామర్శ



టేకుమట్ల డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని బంగ్లా పల్లి గ్రామానికి చెందిన గౌడ సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న టేకుమట్ల మండల మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి సమ్మక్క పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టేకుమట్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఎంపీ ఓ గౌడ సురేష్ తల్లి సమ్మక్క కాగా ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. అనంతరం శవయాత్రలో టేకుమట్ల మండలం మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పాడే మోశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తుల పై కేసులు నమోదు

గణపురం రూరల్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో అక్రమంగా విక్రయిస్తున్న గుడుంబాను పట్టుకున్నట్లు ములుగు ఎక్సైజ్ ఎస్సై లింగా గౌడ్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు బుధవారం గణపురం మండల కేంద్రంలో గుడుంబా అమ్ముతున్న వాంకుడోత్ సమ్మక్క, వాంకుడోత్ నాగరాజు, గంధం స్వప్న, గుడాల సాంబలక్ష్మి, వీరి వద్ద సుమారు 14 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## చెరువు తూము తీసిన గుర్తు తెలియని వ్యక్తులు

**తడిసిన రైతుల ధాన్యం**



చిట్యాల, డిసెంబర్ 18 మేజర్ న్యూస్: చెరువు తూమును గుర్తు తెలియని వ్యక్తులు తీయడంతో చెరువులోని నీరు సమీప పోలాల్లోకి చేరి ఆరబెట్టిన ధాన్యం తడిసిన ఘటన గురువారం మండలంలోని ముచినిపర్తిలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని ముచినిపర్తి శివారు అల్లికుంట చెరువు కింద రైతులు వరి పొలాలు సాగు చేసుకుంటున్నారు. కోత కొచ్చి ధాన్యాన్ని ఆరబెట్టిన సమయంలో చెరువు తూము గుర్తు తెలియని వ్యక్తులు తీయడంతో కాలువలు ద్వారా నీరు వరి పొలంలోకి పోవడంతో రైతులు ఆరబోసిన వరి ధాన్యం తడిసి వడ్లు కొట్టుకుపోయాయి. దీంతో చేతి కొచ్చిన వరి ధాన్యం నేల పాలు అయిందని బాధిత రైతు పాలకుర్తి ఐలయ్య తెలిపారు. వేసవిలో వరి పంట సాగుకు చెరువు నీరు లేకుండా చేసిన వారి పై చర్య తీసుకోవాలని ఐలయ్య, సదయ్య, రవీందర్, రాజేందర్, చంద్రమౌళి, తిరుపతి, ఆవేదన వ్యక్తం చేశారు. అల్లికుంట చెరువు మత్తడి లేపిన వారిపై చర్య తీసుకుని, తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు.



## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ కి శామంతుల శ్రీనివాస్ శుభాకాంక్షలు

వరంగల్ లీగల్: డిసెంబర్ 18: మేజర్ న్యూస్ (సూర్య) మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు భారత దేశం లో ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొట్ట మొదటి వ్యక్తి గా రికార్డు సృష్టించి గురువారానికి పది సంవత్సరాలు నిండిన సందర్భాన్ని పురస్కరించుకొని ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ బృందం మర్యాద పూర్వకంగా పూల బొకేతో కలిసి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టూరి సుధాకర్, డాక్టర్ వెంకన్న, రాజు పాల్గొన్నారు.

## సర్పంచ్ సమ్మిరెడ్డి ని సన్మానించిన గ్రంధాలయ చేర్మెన్



మహాదేవపూర్, డిసెంబర్ 18.మేజర్ న్యూస్ సూర్య: కుదురుపల్లి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన చల్ల సమ్మిరెడ్డి ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చేర్మెన్ కోట రాజబాబు, ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటకం అశోక్,అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ వున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సమ్మిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. కుదురుపల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతానని అన్నారు.

### డబుల్ మర్డర్ కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష

రేగొండ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సంచలన డబుల్ మర్డర్ కేసులో నిందితుడికి న్యాయస్థానం కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ కేసులో గురువారం జిల్లా సెషన్స్ న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. ద్విహత్య కేసులో నిందితుడు కంచరకుంట్ల రాజు (45) ను దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం, అతనికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ, తన తల్లి కంచరకుంట్ల హైమా తనపై పూజలు, మంత్రాలు చేయించిందని అనుమానించాడు. ఈ క్రమంలో 2024వ సంవత్సరం జనవరి 4వ తేదీ అర్ధరాత్రి ఇంటివద్ద గొడవకు దిగిన నిందితుడు, రోకలి బండతో తలపై దాడి చేయడంతో తల్లి హైమా అక్కడికక్కడే మృతి చెందింది. హత్య జరిగిన సమయంలో కేకలు విని బయటకు వచ్చిన పక్కింటి నివాసి ఉకంటి లలితపై కూడా నిందితుడు దాడి చేశాడు. ఆమె తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ అదేడాది జనవరి 14న మృతి చెందింది. దీంతో ఈ ఘటన ద్విహత్యగా మారింది. ఈ కేసును పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి, పక్కా ఆధారాలతో చార్జీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. శ్రీనివాస్ సమర్ధవంతంగా వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష ఖరారైందని పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో డీఎస్పీ ఎ. సంపత్ రావు, సీఐలు డి. వేణుచందర్, డి. మల్లేశ్, సీహెచ్. కరుణాకర్ రావు, ఎస్ఐలు ఎన్. శ్రీకాంత్, కే. రాజేష్, సీడీఓ జ్యోతి (డబ్ల్యూపిసి) లు కీలకంగా పనిచేసినందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వారిని అభినందించింది. ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ సిరికొండను కలిసిన పంచాయతీ పాలకమండలి



చిట్యాల, డిసెంబర్ 18 మేజర్ న్యూస్: మండలంలోని తిరుమలపూర్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందిన పలువురు గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు చింతల రమేష్ ఆధ్వర్యంలో శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ గా జెన్నే సురేష్ తో పాటు ఉప సర్పంచ్ నల్ల అశోక్ వార్డు మెంబర్లు దాసారపు సురేష్, కొర్రి సుమత, నల్ల పద్మ, గద్దల మౌనికలను మధుసూదనచారి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కానుగుల కొమురయ్య, చేరాల సదానందం, యండి శంషోద్దీన్, గోల్కొండ చక్రపాణి, బిక్షపతి, నల్ల నవీన్, జనార్ధన్, ఓదెలు, సాగర్, సతీష్, కంచర్ల కుమారస్వామి, డబ్బాల జగదీష్, జోగు బాను, కంచు రాకేష్, జన్నే అన్వేష్ అల్లి పాషా, చిలుకల కుమార్, ఇజ్జిగిరి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు ను అందజేసిన కాంగ్రెస్ నేతలు



గోవిందరావుపేట, డిసెంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య): అనారోగ్య సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజే శారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రా మానికి చెందిన నెల్లుట్ల నాగమణికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రాధ–సుదర్శన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్, మాజీ ఎంపీటీసీ చాపల ఉమాదేవి – నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి మల్లారెడ్డి, బోనగాని సారయ్య గౌడ్, వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# సృజనాత్మక ఆవిష్కరణలకు వేదికగా

# జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

### వైజ్ఞానిక ప్రదర్శనకు సర్వం సిద్ధం

### జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 18 (మేజర్ న్యూస్): యువ శాస్త్రవేత్తల







సృజనాత్మక ఆవిష్కరణలకు బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ మానక్ కార్యక్రమాలు సంయుక్తంగా డిసెంబర్ 18, 19, 20 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 18న నమోదు ప్రక్రియ, డిసెంబర్ 19న ప్రారంభోత్సవం, డిసెంబర్ 20న ముగింపు కార్యక్రమం నిర్వహించబడతాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలల నుంచి విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నారని పేర్కొన్నారు. వికసిత్ ఆత్మనిర్భర్ భారత్ కొరకు ఎస్టిఈఎం అనే ప్రధాన అంశాన్ని ఆధారంగా చేసుకొని విద్యార్థులు క్రింది ఉప అంశాలపై తమ సృజనాత్మక ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించనున్నారు. సుస్థిరమైన వ్యవసాయం,వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయాలు ,హరిత శక్తి (గ్రీన్ ఎనర్జీ), అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికతలు,వినోదకరమైన గణిత నమూనాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, జల సంరక్షణ నిర్వహణ, ఉపాధ్యాయ ప్రదర్శనలు. ఈ ప్రదర్శనలో 2024–25 విద్యా సంవత్సరానికి ఇన్స్పైర్ పథకం కింద ఎంపికైన 20 ప్రాజెక్టులతో పాటు, బాల వైజ్ఞానిక ప్రదర్శన కోసం సుమారు 500 ఎగ్జిబిట్లు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులచే నమోదు చేయబడినట్లు తెలిపారు. శుక్రవారం ప్రారంభ సమావేశంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం, శనివారం సాయంత్రం ముగింపు సమావేశంతో ముగుస్తుందని, వివిధ కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి వెల్లడించారు. ఈ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లా ప్రజలు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సందర్శించి బాల శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తో పాటుగా డీసీఈబి కార్యదర్శి సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, శ్యాంసుందర్ రెడ్డి, రజిత, శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, సోమారెడ్డి, లక్ష్మారెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్ మరియు స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దేవకి దేవి, ఉపాధ్యాయులు కందాల రామయ్య, శ్రీనివాసచారి, స్వరూప్ సింగ్, రవీందర్, యాకూబ్ రెడ్డి, సతీష్, శ్రీరంగం, రవీందర్, ముకుంద రెడ్డి, భాను ప్రకాష్, కిషోర్, జీవనప్రియ, లక్ష్మి, జమున, విక్రమ్, రవి, రాజేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులుగా గంగాధరి రవీందర్





చిట్యాల, డిసెంబర్ 18 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన గంగాధరి రవీందర్ ను నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో పార్టీ తరపున బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి ఓటమి కావడంతో గతంలో పని చేసిన అధ్యక్షుని తొలగించి గంగాధరి రవీందర్ ను నియమించినట్లు అయన చెప్పారు. గురువారం భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కర్ణాకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, కట్కూరి నరేందర్, కొక్కుల సదానందం, క్యాతం మార్కండేయ, కొక్కుల రమేష్, ఆరేపల్లి నరసింహరాములు, కిషన్, బుర్ర రాజుకుమార్, అల్లం రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పసుపు నీళ్లతో బీజేపీ కార్యాలయం శుద్ధి

గీసుగొండ డిసెంబర్ 18 మేజర్ న్యూస్(సూర్య)స్కాం ల కాంగ్రెస్ నాయకులు తమ కార్యాలయం రావడంతో కార్యాలయ ఆవరణం శుద్ధి చేసినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, దౌర్జన్యంగా తమ కార్యాలయం వద్దకు రావడంతో కార్యాలయం అపవిత్రతకు గురైందని అందుకు కార్యాలయం ఆవరణలో పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేసినట్లు హరి శంకర్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అశ్విన్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

చిట్యాల, డిసెంబర్ 18 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వెంకటరావుపల్లి (సి) గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామ ర్శించారు. చిట్యాల టౌన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు పాండ్రాల వీరస్వామి తండ్రి పాండ్రాల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఆయన పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, పిట్ట సురేష్, నాయకులు పెరుమాండ్ల రవీందర్, ఎరుకొండ రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పలువురి పరామర్శ



చిట్యాల, డిసెంబర్ 18 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాండ్రాల వీరస్వామి తండ్రి పాండ్రాల నర్సయ్య మృతదేహానికి మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్, బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు కట్కూరి నరేందర్ లు వేరువేరుగా నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ తౌటం లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్, నాయకులు పిట్ట సురేష్ బాబు, ఏరుకొండ రాజేందర్, జెట్టి కుమారస్వామి, పుల్ల నిర్మల సతీష్, బైరం భద్రయ్య, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, లాండే శివాజీ, ఇ రుకులపాటి వినయ్, మేడిపల్లి శ్రీనివాస్, బుర్ర రఘు, నేపాలి రాజేష్, ఎజ్జు నాగరాజు, అల్లం రాజు, ఉయ్యాల రమేష్, గుర్రం సుశ్రుత్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీరాజ్ రాష్ట్ర డైరెక్టర్‌గా భగవాన్ రెడ్డి




### - సన్మానించిన జర్నలిస్టులు, కాంగ్రెస్ నాయకులు

ములుగు, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్గా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామంజపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ములుగులో జర్నలిస్టు సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన మంత్రి సీతక్క, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సన్మానించిన వారిలో జర్నలిస్టులు ఎండీ.షఫీ, బేతి సతీష్ యాదవ్, రఘువీర్, అట్ల రాజు, సుజన్, కిరణ్, మాట్ల సంపత్, రఫి, సతీష్, స్వామి, కెత్తె ఆనంద్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, నల్లెల్ల భరత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



గుంటోజు పావని, నాయకులు పాల్గొన్నారు.

# యాప్ తో ఎరువుల బుకింగ్



### బుక్ చేసిన 24 గంటల్లో రైతులకు అందుబాటులో ఎరువులు

### జిల్లా వ్యవసాయ అధికారి - కె.అనురాధ

గీసుగొండ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు సకాలంలో ఎరువులు అందించడంతో పాటు విక్రయ కేంద్రాల వద్ద రద్దీ తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం మొబైల్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేపడుతోందని జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ తెలిపారు.గీసుగొండ మండలంలోని కొనాయి మాకుల రైతు వేదికలో నిర్వహించిన ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.యాప్ ద్వారా పట్టాదారు పాస్ బుక్ కలిగిన రైతులు పాస్ బుక్ నంబర్ తో,పట్టా లేని రైతులు ఆధార్ నంబర్ నమోదు చేసుకోవాలని సూచించారు.కౌలు రైతులు భూ యజమాని అనుమతితో ఓటీపీ ధృవీకరణ అనంతరం ఎరువులు బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు దశల వారీగా పంపిణీ చేస్తామని,రైతులకు అవసరం మేరకు యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలిపారు.ఒక విడత తీసుకున్న అనంతరం మరో స్లాట్ 15 రోజుల వ్యవధి ఉంటుందని,బుక్ చేసిన 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్ద ఎరువులు తీసుకోవాలని,లేనిపక్షంలో బుకింగ్ రద్దు అవుతుందని అన్నారు.కార్యక్రమంలో గీసుగొండ ఏవో హరి ప్రసాద్ బాబు, ఫర్టిలైజర్ షాప్ యజమానులు,రైతులు పాల్గొన్నారు.

# యూరియాకు తిప్పలు ఉండవు

## - ఇకనుండి మొబైల్ ఫోన్లోనే బుకింగ్
## - మండల వ్యవసాయాధికారి వాహిని

దంతాలపల్లి,డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని రైతులకు యూరియా తిప్పలు ఉండవని మండల వ్యవసాయాధికారి వాహిని అన్నారు.గురువారం ఆమె మాట్లాడుతూ యూరియా సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫర్టిలైజర్ మొబైల్ బుకింగ్ యాప్ ని ప్రవేశ పెట్టిందని,ఈ యాప్లో రైతులు వారి పట్టాదార్ పాస్ పుస్తకానికి లింక్ అయి ఉన్న మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుందని,లాగిన్ అయిన వెంటనే పట్టాదారు యొక్క భూమి వివరాలు అందుబాటులో ఉంటాయి,అట్టి విస్తీర్ణంలో రైతులు ఏఏ పంటలు పండిస్తున్నారో ధ్రువపరచుకొని ఆ పంటల ఆధారంగా యూరియాని బుక్ చేసుకోవాల్సి ఉంటుందని,యాప్ ద్వారా జిల్లా స్థాయిలో ఉండే సొసైటీలు,ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు,ఇతర రిటైల్ షాపులలో అందుబాటులో ఉన్న యూరియా బస్తాల సంఖ్య రైతులకు షాప్ ల వారీగా చూపించడం జరుగుతుందని,వాటిలో రైతుకు నచ్చిన షాపులో రైతుకు కావలసిన యూరియా బస్తాలను బుక్ చేసుకొని ఆ బుకింగ్ ఐడి, పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని సంబంధిత షాప్లో తన యూరియా బస్తాలను పొందవచ్చని,ఈ నెల 20 నుండి యూరియా బస్తాలను రైతులు తప్పకుండ మొబైల్ యాప్లో బుక్ చేసుకున్న తర్వాత మాత్రమే తీసుకోవాలని,మొబైల్ బుకింగ్ యాప్ గూగుల్ ప్లే స్టోర్లో అందుబాటులో ఉంటుందని,రైతులందరూ డౌన్లోడ్ చేసుకుని యూరియాను తీసుకోవాలని రైతులకు సూచించారు.



# మోడీ సర్కార్ గద్దెదిగడం ఖాయం

## - నేషనల్ హెరాల్డ్ కేసు ఒక బూటకపు కేసు
## - ఈడీ పెట్టిన కేసు అవెన్యూ కోర్టులో తిరస్కరించడం ప్రజాస్వామ్యానికి అద్దం పడుతుంది
## - బిజెపి కార్యాలయం ముట్టడిలో ఎమ్మెల్యే మురళి నాయక్
## - మాజీ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 18, మేజర్ న్యూస్(సూర్య): టీపీసీసీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయాల ముట్టడిలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాజీ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు, భారీగా వివిధ గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో బిజెపి కార్యాలయానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోగా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో కార్మిక కర్షక విద్యారంగ వ్యవస్థలను పట్టించుకోని బిజెపి పార్టీ స్వయం ప్రతిపత్తి కలిగిన కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి జేబు సంస్థలుగా వాడుతున్నారనీ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. దేశ ప్రజల మోడీ ప్రభుత్వం పై విరక్తి చెందారని పేద మధ్యతరగతి ప్రజలు వ్యతిరేకిగా బిజెపి పార్టీ మిగిలిపోతుందనీ అన్నారు.. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్ల బిజెపి పాలనలో ఒక కుటుంబమైన అభివృద్ధి చెందిందా అని మండిపడ్డారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని కావాలని దేశ ప్రజలు ప్రతి ఒక్కరు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని దేశ ప్రజలు మేలుకోకపోతే దేశం పెట్టుబడి దారి చేతుల్లో విచ్చిన్నమవుతుందని ఎమ్మెల్యే మురళి నాయక్ ధ్వజమెత్తారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా నాయకులు, మండలాల నాయకులు సర్పంచ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వార్డు మెంబర్గా సేవలు అందిస్తూ ఎట్టకేలకు ఉప సర్పంచ్ పదవిని అందుకున్న గన్నె హరీష్





నెల్లికుదురు డిసెంబర్18 మేజర్ న్యూస్(సూర్య) గతంలోతన తండ్రి గన్నె కృష్ణమూర్తివార్డ్ మెంబర్గా, తరువాతతల్లివార్డుమెంబర్ గా, ఇప్పుడుతనయుడు గన్నె హరీష్ వార్డు మెంబర్ గాసేవలందింస్తూ ఉప సర్పంచ్ పదవిని సాధించారు.బుధవారం మండలంలోని ఆలేరు గ్రామఉప సర్పంచ్ గా గన్నె హరీష్ ని సర్పంచ్ నాయిని పద్మ,ఆర్వో బ్రహ్మానంద రెడ్డి, పంచాయతీకార్యదర్శి మణిదీప్ ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన అనంతరంహరీష్ మాట్లాడుతూ గతం నుండ ి నాతండ్రి తల్లినేను గ్రామ అభివృద్ధికి గ్రామప్రజల శ్రేయస్సు కోసంవార్డ్ మెంబర్ గాసేవలందిస్తున్నామని, గ్రామస్తులు గ్రామనాయకుల సహకారంతో ఉప సర్పంచ్ గామీముందుఎన్నుపోబడ్డానని,గ్రామస్తులకు మరింతఅభివృద్ధి చేయడంలోతనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. తనపదవికి సహకరించిన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,మల్లేశం, నజీమ్, సుమన్, యుగేందర్, అజీమ్, బిక్షపతి,మోహన్ రావు, సుధాకర్, సారంగం, లక్ష్మయ్య,యాకన్న, శ్రీపాల్, ఉప్పలయ్య, శ్రీను, జనార్దన్, అమీర్,శివ, గోపాల్, నర్సయ్య, దయాకర్,కృష్ణ,రవి,మల్లేష్,నరేష్ యూత్ కార్యకర్తలు, నూతనవార్డుసభ్యులు-ఆమంద సుగుణ, అక్తర్,డోనికేని భాగ్యలక్ష్మి, పోతరాజు, నరేష్,చాగంటి మల్లేష్,ఏడెల్లి వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్ చేద్దాం

## - జీవన్ గ్రీన్ హోప్ హోప్ సొసైటీ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్




జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి డిసెంబర్18 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలోని 14వ వార్డు పార్క్లో జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ వారి ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ సిబ్బంది మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్సీసీ విద్యార్థుల సహకారంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ పార్క్లో గతంలో పిల్లలు మరియు ప్రజలు వినియోగించకుండా, మద్యపానం, డ్రగ్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతూ, పాములు-కోతులు తిరుగుతూ, చెట్లు-చెత్త అధికంగా పెరిగి ఉండేది. అటువంటి పరిస్థితుల్లో ఉన్న పార్క్ను పూర్తిగా శుభ్రం చేసి, ప్రజలు నడక కోసం ఉపయోగించుకునేలా వాక్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు, పిల్లలు ఆనందంగా ఆడుకునేలా అనుకూల వాతావరణాన్ని కల్పించాం.ఈ కార్యక్రమం ఘనంగా విజయవంతం కావడానికి ప్రత్యేక సహకారం అందించిన మున్సిపల్ కమిషనర్ మహేందర్ రెడ్డి గారికి, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పావని కుమారి గారికి మరియు కాలేజీ లెక్చరర్ స్టాఫ్ కి జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన మున్సిపల్ సిబ్బందికి, ఎన్సీసీ విద్యార్థులకు, స్థానిక మహిళలకు మరియు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో శుభ్రత, హరిత వాతావరణం యొక్క ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్
## - యాప్‌పై డీలర్లకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు
## - 20వ తేదీ నుంచి యూరియా ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభం



కొత్తగూడ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు యూరియా ఎరువుల పంపిణీని పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి, జక్కుల ఉదయ్ కుమార్ సూచించారు. గురువారం రోజును పోగుళ్ళపల్లి రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి. గోపి దృశ్య-శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా హాజరై, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం ఎరువుల డీలర్లకు కూడా యాప్‌పై సమగ్ర అవగాహన కల్పించారు. ఈనెల 20వ తేదీ నుంచి రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో లాగిన్ అయి, తాము వేసిన పంట ఆధారంగా యూరియాను బుక్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యే ఈ యాప్‌లో జిల్లాలోని యూరియా నిల్వలు ఉన్న డీలర్ల వివరాలు స్పష్టంగా కనిపిస్తాయని, రైతులు తమకు సమీపంలోని డీలర్‌ను ఎంపిక చేసుకొని యూరియా పొందవచ్చని వివరించారు. ఎరువుల పంపిణీ విధానంపై స్పష్టత ఇస్తూ%ూ% ఒక ఎకరం వరకు ఉన్న రైతులకు ఒకే విడతలో ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు రెండు విడతల్లో, ఐదు నుంచి పది ఎకరాల వరకు ఉన్న రైతులకు మూడు విడతల్లో యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు. రైతు యాప్‌లో నమోదు చేసుకున్న వెంటనే ఒక ప్రత్యేక ఐడీ సృష్టించబడుతుందని, దానికి సంబంధించిన సమాచారం రైతు మొబైల్‌కు సంక్షిప్త సందేశంగా వస్తుందని చెప్పారు. అనంతరం రైతు ఆధార్ జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం కాపీతో సంబంధిత డీలర్‌ను సంప్రదిస్తే, డీలర్ లాగిన్ ద్వారా వివరాలు ధృవీకరించి రైతు కోరుకున్న యూరియా బస్తాలను పంపిణీ చేస్తారని వెల్లడించారు. ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులతో పాటు కౌలు రైతులు కూడా నమోదు చేసుకొని యూరియా పొందవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్, వ్యవసాయ విస్తరణఅధికారులు,యశ్వంత్ రాజు, అరవింద్ , ముని ప్రసాద్ తో పాటు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన బాక్సింగ్ విద్యార్థులు

- డాక్టర్ సుగుణాకర్ రాజు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 18 మేజర్ న్యూస్) : హైదరాబాద్ షేక్పేట్ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎలైట్ మెన్ అండ్ విమెన్ బాక్సింగ్ కాంపిటీషన్లో జనగామ జిల్లా బాక్సింగ్ విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. బాక్సింగ్ కోచ్ అబ్బాస్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుండి వేరు తరువాత జనగామ జిల్లా ఏర్పడిన మొదటిసారిగా సీనియర్ బాక్సింగ్ కాంపిటీషన్ జనగామలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి జనగామ నుండి సెలెక్ట్ అయిన విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేస్తూ జనగామ జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా నిర్వహించుకొని ఇక్కడ నుండి రాష్ట్రస్థాయికి పోటీలకి వెళ్తున్న బాక్సింగ్ విద్యార్థులు మంచిగా పాల్గొని మెడల్స్ సాధించాలని వాళ్ల తల్లిదండ్రులకి, జనగామ జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. సెలెక్ట్ అయిన వివిధ కేటగిరిలో48 విభాగంలో సిహెచ్ అనూష 70 విభాగంలో బానోతు రుద్ర, 60 విభాగంలో టి.ప్రణయ్, 90 విభాగంలో బొజ్జం సాకేత్ కుమార్ సెలెక్ట్ కావడం జరిగిందని కోచ్ ఎండి అబ్బాస్ తెలియజేశారు.మాకు మా పిల్లలకి సపోర్ట్ చేస్తున్నా మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

# అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి



బచ్చన్నపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్( సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని సీసీ రోడ్డుకు అనుకొని ఉన్న అండర్ డ్రైనేజీ పైపులైను మీద అక్రమ పరిహారి గోడను అల్వాల శ్రీకాంత్ అను వ్యక్తి నిర్మించారు గల్లి వాసులు పలుమార్లు చెప్పిన వినకుండా రాత్రి సమయంలో నిర్మాణాన్ని చేపట్టారు గ్రామపంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసిన వారు వచ్చి నిర్మాణాన్ని తొలగించాలని చెప్పినా వినకుండా అక్రమ నిర్మాణాన్ని చేపట్టారు గల్లీ వాసులు అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని నిర్మాణం చేపట్టడం వల్ల పైపులైను పగిలి మురికి నీరు బయటికి వచ్చి గల్లి ప్రజలు జబ్బునపడే అవకాశం ఉందని ప్రజల సౌకర్యంతం కోసం పై అధికారులు చొరవ తీసుకొని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరుకుంటున్నారు.

# ఐదు గ్రామపంచాయతీల ఉపసర్పంచ్‌ల నియామకం







నెల్లికుదురు డిసెంబర్ 18 మేజర్ న్యూస్( సూర్య) రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో మొదటి విడతలో భాగంగా మండలంలో ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగానే బుధవారం ఐదు గ్రామపంచాయతీలు మేచరాజుపల్లి ఉప సర్పంచ్‌గా తాళ్లపల్లి వెంకన్న, శ్రీరామగిరి ఉప సర్పంచ్‌గా రామగిరి సుమన్,కాశ్య తండా బానోతు నవీన్, హేమ్లతండా బానోతు సరిత మంగీలాల్, ఆలేరు ఉపసర్పంచ్ గన్నే హరీష్ లు నియమితులైనారు. ఈ కార్యక్రమంలోఆర్ ఓ లు, ఆయా గ్రామాల సర్పంచులు తూర్పాటి శంక రయ్య, మాదరి ప్రశాంత్, బోడ నరసింహ నాయక్, గుగులోతు అరుణ భాస్కర్, నాయిని పద్మ, పంచాయతీ కార్యదర్శులు మణిదీప్, కడారి ఉమేష్,జానీపాషా, సుంకరి మధుకర్ పాల్గొన్నారు.





# కేజీబీవీ బాలికల హాస్టల్‌ని సందర్శించిన అదనపు కలెక్టర్





## - జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

లింగాలఘణపురం డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) లింగాలఘణపురం మండల కేంద్రం కేజీబీవీ బాలికల వసతి గృహం నీ జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి హాస్టల్‌లోని వసతులు, విద్యార్థినులకు అందుతున్న విద్యా బోధన మరియు భోజన నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు.తరగతి గదులకు వెళ్లిన కలెక్టర్, విద్యార్థినులతో ముచ్చటించారు. సబ్జెక్టులపై వారికి ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు ఇప్పుడే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.మధ్యాహ్న భోజన సమయంలో వంటశాలను పరిశీలించిన కలెక్టర్, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. క్రమం తప్పకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, ఎవరికైనా అనారోగ్యం కలిగితే వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని స్పష్టం చేశారు.అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ : "బాలికా విద్యే సమాజానికి వెన్నెముక.కేజీబివి లో చదువుతున్న విద్యార్థినులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోంది. వీటన్నింటినీ వినియోగించుకుని వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, సుజాత, రాణి, జ్యోతీ, శ్రీలత, తదితరులు పాల్గోన్నారు.



# మాజీ జడ్పిటిసిని మర్యాదపూర్వకంగా కలిసిన చిటూర్ నూతన సర్పంచ్

లింగాలఘణపురం డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : చిటూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బర్ల గణేష్ గురువారం మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సంద ర్భంగా సర్పంచ్‌కు మాజీ జడ్పిటిసి శాలువా కప్పి, శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సంద ర్భంగా మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభి వృద్ధిలో తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, అనుభవ ంతో కూడిన సలహాలు అందిస్తానని పేర్కొ న్నారు.చిటూర్ గ్రామ సర్పంచ్ బర్ల గణేష్ మాట్లాడుతూ "గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, సీనియర్ నాయకుల సలహాలు మరియు సూచనలతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను. రాజ కీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని అభివృద్ధి పనులు చేపడతాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మధు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.





# ఎస్సైకి ప్రశంసా పత్రం అందించిన జిల్లా ఎస్పీ



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 18. మండలంలోని రెండో విడత ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలను విజయ వంతంగా విధులు నిర్వహించినందుకు బయ్యారం పోలీస్ స్టేషన్ నుండి ఎస్సై మైబుభి కి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శబరీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో తమకు ఇచ్చిన విధులలో ఎటువంటి ఆటంకాలు, సంఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులను తమ సిబ్బంది సహకారంతో నిర్వహించినట్లు ఎస్సై సంతోషం వ్యక్తం చేశారు.

# పెళ్లిరోజు సందర్భంగా మహా అన్న సమర్పణ






బచ్చన్నపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల జర్నలిస్ట్ పులిరాజు మంజుల పెళ్లి రోజు సందర్భంగా జనగామ జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా పెళ్లి రోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటున్న పులి మంజుల రాజు కి శుభాకాంక్షలు తెలియజేశారు .ప్రతి ఒక్కరు సందర్భంగా భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మీ మీ గ్రామస్థాయి పట్టణస్థాయిలో నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో జర్నలిస్టులు చింతల మధు కృష్ణ , మండల అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, లక్ష్మణ్ రెడ్డి కర్రె సంపత్, జనగామ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, మద్దెల కార్తీక్, బింగి నరసింహులు, ఎండి అప్రోచ్, ఎండి యాకూబ్, గోల్కొండ మహేష్, గోల్కొండ శ్రీను, పల్లె హరీష్, గుగులోత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కష్టాలు ఉండవు

## - యాప్ ద్వారా యూరియా పంపిణీ

## - మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్

నర్సింహులపేట డిసెంబర్18 సూర్య మేజర్ న్యూస్.ఇకనుంచి రైతులకు యూరియా కష్టాలు ఉండవని మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్



అన్నారు.గురువారం రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రబీసీజన్ నుండి రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియాను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రైతుల ఆధీనంలో ఉన్న భూమి విస్తీర్ణాన్ని బట్టి మూడు నుండి నాలుగు సార్లు స్లాట్ బుకింగ్ ద్వారా ఎరువులు పొందే అవకాశం ఉందన్నారు.మండలంలోని రైతులు ఈనెల 20వ తారీకు నుండి యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఎరువుల దుకాణాలు,సహకార సంఘాల నుండి 24 గంటలలో యూరియాను పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక,కళ్యాణి,రైతులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని పథకంగా మార్చడం కూలీల పొట్టలు కొట్టడమే

- జిఆర్ఏఎంజి బిల్లును రద్దు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్




నర్సింహులపేట డిసెంబర్ 18 సూర్యా మేజర్ న్యూస్.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025 (విబి జిఆర్ఏఎంజి) ద్వారా కూలీల పొట్టలు కొట్టాలని బీజేపీ సర్కార్ యోచిస్తుందని తక్షణమే ఆ బిల్లును రద్దుచేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపిఎస్) జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గురువారం మీడియాతో మాట్లాడుతూ వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పని చేసే హక్కు ఉద్దేశ్యంతో ఎంఎన్ఆర్ఇజిఎ చట్టం సాధించబడిందన్నారు బీజేపీ 12ఏండ్ల పాలన ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు అనేక చట్టాలను రద్దు చేస్తూ బిల్లుల రూపంలో తెస్తూ ఓవైపున కార్పొరేట్ శక్తులకు ఎర్రతివాచి పరుస్తూ మరోవైపు కార్మికుల వ్యవసాయ కూలీల పొట్టలు కొట్టే విధంగా ఇప్పటికి రాజ్యాంగబద్ధంగా ఉన్న చట్టాలన్నింటిని తొలగిస్తుందన్నారు ఆ క్రమంలోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేవలం గాంధీ పేరు మార్చడమే కాదని , చట్టాన్ని పథకం గా మారుస్తున్నారని చెప్పారు గతంలో పూర్తిగా నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తో నడిపించే ఈ చట్టాన్ని ఇప్పుడు కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం బడ్జెట్ కేటాయించాలని నిబంధన ఈ బిల్లులో ఉందన్నారు దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర భారం పడుతుందన్నారు.పని గ్యారంటీ హామీతో కూడిన ఉపాధిని 100రోజుల పని దినాల నుండి 125రోజులకు పెంచుతామన్న మాటలు నీటి మూటలుగా మారాయని చెప్పారు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ కూలీలకు సరైన పద్ధతిలో పని కల్పించలేదన్నారు కేవలం 30 నుంచి 50 దినాలు మాత్రమే కల్పించి చట్టాన్నీ నీరుగార్చారని చెప్పారు బడ్జెట్ కేటాయింపులలో కోత విధించారని విమర్శించారు.ఆర్ఎస్ఎస్ బిజెపి సైతాంతిక పునాది నుండి మహాత్మాగాంధీ పేరును తొలగిస్తూ చేసిన చర్య శోచనీయం అన్నారు నాడు స్వాతంత్ర ఉద్యమానికి ద్రోహం చేసిన విధంగానే నేడు బీజేపీ విధానం ఉందన్నారు ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ 200పని దినాలు కల్పిస్తూ కనీస వేతనం అమలు అయ్యేటట్టు చేయాలన్నారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు తెచ్చిన విధంగా ప్రభుత్వం నేడు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పథకంగా మారుస్తుందన్నారు. ఈ విధానాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని చెప్పారు గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని చెప్పారు కురంది సురేష్ స్వామి పాల్గొన్నారు.

# మోడీ సర్కార్ గద్దెదిగడం ఖాయం

- నేషనల్ హెరాల్డ్ కేసు ఒక బూటకపు కేసు
- ఈడీ పెట్టిన కేసు అవెన్యూ కోర్టులో తిరస్కరించడం ప్రజాస్వామ్యానికి అద్దం పడుతుంది
- జనగామ చౌరస్తాలో మహా ధర్నా
- ధర్నా లో పాల్గొన్నా లింగాలఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్



లింగాలఘణపురం డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని జనగామ చౌరస్తా ధర్నా లో పాల్గొన్న జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ తో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు, భారీగా వివిధ గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో బిజెపి కార్యాలయానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోగా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ మాట్లాడుతూ : దేశంలో కార్మిక కర్షక విద్యారంగ వ్యవస్థలను పట్టించుకోని బిజెపి పార్టీ స్వయం ప్రతిపత్తి కలిగిన కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి జేబు సంస్థలుగా వాడుతున్నారనీ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. దేశ ప్రజల మోడీ ప్రభుత్వం పై విరక్తి చెందారని పేద మధ్య తరగతి ప్రజలు వ్యతిరేకిగా బిజెపి పార్టీ మిగిలిపోతుందనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్ల బిజెపి పాలనలో ఒక కుటుంబమైన అభివృద్ధి చెందిందా అని మండిపడ్డారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని కావాలని దేశ ప్రజలు ప్రతి ఒక్కరు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని దేశ ప్రజలు మేలుకోకపోతే దేశం పెట్టుబడి దారి చేతుల్లో విచ్చిన్నమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ తో పాటు జిల్లా నాయకులు, లింగాలఘణపురం మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, మండలాల నాయకులు సర్పంచ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, అభినందనలు

- మండల పార్టీ అధ్యక్షులువజ్జ సారయ్య
- తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి



కొత్తగూడ డిసెంబర్ 18(మేజర్ న్యూస్ (సూర్య) : కొత్త గూడ మండల పరిధిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్‌లను మరియు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కొత్త గూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి హృదయపూర్వకముగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : ఎన్నికైన సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందుతాయి.గ్రామ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం ప్రజల చెంతనే ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో జరుగుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు.

# నీలిబండ తండాలో రీకౌంటింగ్‌కు సహకరించలేదని ఆవేదన

- ఎంపీడీవో కార్యాలయాన్ని చుట్టుముట్టిన గ్రామస్తులు





కొడకండ్ల, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని నీలి బండ తండా గ్రామపంచాయతీ పరిధిలో మూడవ విడత ఎన్నికల్లో భాగంగా బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ఎన్నికల్లో భాగంగా తిరిగి లెక్కింపు ప్రారంభం నుండి ముగింపు వరకు ఎన్నో ఉత్కంఠ భరితంగా సాగాయి. ఇరు పార్టీ వారు తమ అభ్యర్థులను ప్రకటించారు కాంగ్రెస్ పార్టీ నుండి గుగులోతు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వంకుడోతూ సురేష్ నాయక్ ను బరిలో దించారు. మొదటగా ఆర్వో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని విజేతగా ప్రకటించి నాడు తరువాత అర్థగంట సేపటి తర్వాత రీకౌంటింగ్ పెట్టగా అందులో కాంగ్రెస్ బలపరిచినటువంటి గుగులోతు రాకేష్ విజయం సాధించాడని ప్రకటించడంతో గందరగోళం నెలకొంది. మొదటిసారి లెక్కింపు చేపట్టగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి రాకేష్ కు 333 ఓట్లు వచ్చాయని తెలిపారు.తర్వాత తెరాసఅభ్యర్థి వంకుడోతూ సురేష్ కు పోలైన ఓట్లు 378 అని చెప్పారు. ఆ తరువాత రీకౌంటింగ్ కు ఏర్పాటు చేయగా టిఆర్ఎస్ అభ్యర్థికి 3503 ఓట్లు మరియు కాంగ్రెస్ అభ్యర్థికి 353 ఓట్లు వచ్చాయి. అంతటితో ఆగకుండా పరస్పరం గొడవకు తీసుకొని తీవ్ర ఉద్రిక్తత దారితీసి అని తండావాసులు తెలియజేశారు. అక్కడ ఉన్నటువంటి ఆర్ఓ ఏ సమాధానం చెప్పకుండా సెకండ్ విడుదల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం అని ప్రకటించగా గందరగోల నెలకొని గురువారం ఉదయం పెద్ద ఎత్తున తండావాసులు ఎంపీడీవో కార్యాలయాన్ని చుట్టుముట్టి నానా హంగామా సృష్టించి నాకు జరిగినటువంటి అన్యాయాన్ని ఎంపీడీవో కార్యాలయం దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రం సమర్పించి మళ్లీ రీకౌంటింగ్ చేయాలని పట్టుబట్టి కూర్చుంటే పోలీసులు ఎంపీడీవో సమాధానం సమాధానం చెప్పి పంపించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదును కోర్టు కొట్టివేసింది

## - డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్





జనగామ టౌన్ డిసెంబర్ 18మేజర్ న్యూస్ సూర్య : నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదును కోర్టు కొట్టివేయడం నరేంద్ర మోదీ, అమిత్ షా ముఖంపై చెంపదెబ్బ లాంటిదే అని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ అన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టంగా పేర్కొన్నట్లు ఆమె తెలిపారు. ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ గానీ, అక్రమ ఆస్తులు గానీ లేవని కోర్టు స్పష్టం చేయడంతో, బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై చేస్తున్న తప్పుడు కేసులు మరోసారి బహిర్గతమయ్యాయని అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ ద్వారా కేసులు నమోదు చేశారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఈసీ వంటి రాజ్యాంగ సంస్థలను రాజకీయ ఆయుధాలుగా మార్చిందని తీవ్ర విమర్శలు చేశారు. కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి, ఇలాంటి నిరాధార కేసులు పెట్టవద్దని హెచ్చరించడం బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠమని అన్నారు. అయినా కూడా ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం బీజేపీకి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా, మోదీ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించామని ధన్వంతి లకావత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, పీసీసీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకమండలి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ మండల అధ్యక్షులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, సేవాదళ్ , కిసాన్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, డీసీసీ కమిటీ, పిఏసిఎస్ చైర్మెన్, కమిటీ సభ్యులు, డాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, దిశా సభ్యులు, తాజా మాజీ జడ్పీటీసీ ,ఎంపీపీ ,ఎంపీటీసీ ,పట్టణ వార్డు అధ్యక్షులు, నూతన ,మాజీ సర్పంచులు , సోషల్ మీడియా కన్వీనర్‌లు, పాల్గొన్నారు.



# గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏరులై పారిన మద్యం

## - విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసిన గెలిచిన ఓడిన అభ్యర్థులు
## - గ్రామాలలో కానరాని నిఘా బృందాలు

నడికుడ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలోని 14 గ్రామ పంచాయతీలు ఉండగా స్థానిక సంస్థలకు సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికలను అధికారులు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను మంచిగా చేసుకునేందుకు భారీ స్థాయిలో నజరాణాలు అందజేసినట్లు సమాచారం. నడికూడ మండల కేంద్రంలోని మద్యం షాపులు ఉండే కాక పరకాల ఇతర ప్రాంతాల నుండి మద్యాన్ని తీసుకొని గ్రామాల్లోకి పెద్ద ఎత్తున నిల్వ ఉంచి మద్యం డబ్బులు అభ్యర్థులు పంపిణీ చేసినప్పటికీ అధికారులు పట్టించుకో లేదని తాము ఇంత ఖరీదైన ఎన్నికలను చూడలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. కొన్ని గ్రామాల్లో ఓటుకు రెండు నుండి మూడు వేలు పంపిణీ చేయగా మరికొన్ని గ్రామాల్లో 1000 నుండి 1500 వరకు




పంపిణీ చేసినట్లు సమాచారం. అధికార ప్రతిపక్ష అనే తేడా లేకుండా ప్రతి నాయకుడు లక్షల్లో ఖర్చు చేయడం విచ్చలవిడిగా మద్యం డబ్బులు పంపిణీ చేయడం కొందరు నాయకులు తమ వ్యవసాయ భూములు సైతం అమ్ముకొని బరిలోకి నిలిచినట్లు తెలిసింది. స్థానిక సంస్థలు సర్పంచ్ వార్డ్ మెంబర్గా గెలిచిన నేతలు సంబరాలు ఓడిన నేతలు ఆందోళన కనిపిస్తుండడం గమనార్హం. గ్రామాల్లోని బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్య అమ్మకాలు నిర్వహించినప్పటికీ ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేసినట్లు అధికారులు చేసిన ప్రకటనలు ప్రకటనలకే పరిమితం అవుతుందని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# గ్రామ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నా

## - బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏల సుందర్



దేవరుప్పుల డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని దేవరుప్పుల గ్రామ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తున్నానని బీఆర్ఎస్ దేవరుప్పుల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఏల సుందర్ అన్నారు. గ్రామ ఎన్నికల్లో గెలవకపోయినా ప్రజల వెంటే ఉంటానని రాజకీయాల్లో గెలుపు, ఓటములు సాధారణమని ఆయన అన్నారు. దేవరుప్పుల గ్రామ ప్రజల తీర్పును శిరసావహిస్తున్నానని ప్రజల కోసం ఎంతో సేవ చేశానని ముందు భవిష్యత్తులో కూడా సేవ చేస్తూ ప్రజల వెంటే ఉంటానన్నారు. ఎన్నికల్లో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు.

# హిందూ దేవతలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 18మేజర్ న్యూస్): జనగామ పోలీసులకి ఫిర్యాదు చేసిన విశ్వహిందూ పరిషత్ ఇటీవల ఆన్లైన్ మాధ్యమంగా క్లబ్ హౌస్ అనే ఆప్ బ్రాడ్కాస్ట్ లో రాపర్ మనోజ్ అనే వ్యక్తి తరచూ హిందూ దేవీ దేవతలు - అయ్యప్ప, దుర్గామాత, గణపతి వంటి దేవతలను కించపరుస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నాడని, ఇటీవల మితీమరిన పదజాలంతో దుర్భాషలాడాడని, అట్టి బ్రోడ్కాస్ట్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్నదని, అట్టి వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవలసిందిగా జనగామ జిల్లా విశ్వహిందూ పరిషత్ సీఐ సత్యనారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేసారు. అందుకు సీఐ స్పందిస్తూ చట్టరీత్యా తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ హిందూ దేవీ దేవతలను కించపరచేలా అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా గుణపాఠంగా నిలవాలని కోరారు. అంతర్జాల మాధ్యమంగా విచ్చలవిడిగా రెచ్చిపోతూ హిందూ ద్వేషపూరిత చర్యలకు పాల్పడుతున్న దుర్మార్గులు, విద్వేషాలను రెచ్చగొట్టే పనులు ఎవరు చేసినా, ఎవరు హిందువుల జోలికి వచ్చిన, దేవీదేవతలను కించపరిచే ప్రయత్నం చేసినా విశ్వహిందూ పరిషత్ ఉపేక్షించదని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, ఉపాధ్యక్షులు బచ్చు బాలనారాయణ, సహాకార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, భజరంగ్ దల్ కోకన్వీనర్ సాయితేజ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన భూక్యా ప్రవీణ్ నాయక్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 18 :మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో రెండో విడత గ్రామపంచాయతికి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కొత్తపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య,బయ్యారం సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డితో కలిసి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ గా గెలిచిన ప్రవీణ్ నాయక్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని మోమ్ము చేయకుండా పరిపాలన బాగా చేసి కొత్తపేట గ్రామపంచాయతీ ని అభివృద్ధిలోకి తేవాలని మనస్ఫూర్తిగా కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర ముఖ్య నాయకులు వారి వెంట ఉన్నారు.